గోలకొండపత్రిక

1024
ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౪ చిత్రభాను నిజ జ్యేష్ఠ శు॥ ౪ (౧౩-౬-౧౩౫౧ఫ.) గురువారము ● సంచిక ౧౩

చైనాలో జపానీయ విజయాలు

జర్మనులు! డోన్నైటును దాటినారా?

ఈజూను ౧౨, ౧౩ తేదులలో వివిధకేంద్రముల నుండి వెడలిన యుద్ధవార్తలు క్రిందవిమర్శించ బడుచున్నవి.

చైనా

చెకియాన్గరాష్ట్రములో చూషియనునుండి చైనీయసేనలు జూను ౯వ తేది అర్ధరాత్రి లేచిపోయినవి-చూషియనువిమానాలకు రేవువంటిది-జపానీయులు చూషియనుపడమటనుండు చాన్తిషానుఆక్రమించి అచటకుపోవుచున్నారు-ఇపుడుయుద్ధము చెకియాన్గకు, హెఫయాన్గకు మధ్యసరిహద్దునందు చూషియాన్గకు అజ్ఞెయి దిశలోనుండి కియాంగుషానుకుతూర్పుపడమగాను ఉభయసేనలకుయుద్ధముజరుగుచున్నది. జపానుసేనలు చెకియాన్గరాష్ట్రానికిమధ్య సరిహద్దునందు చూషియనుకు అజ్ఞెయి నైఋతిదిశలో నుండుయూషానుకద్దనాలుగువైపులనుండి వచ్చి చేరుచున్నవి-ఇదిఇట్లుండ చైనీయసేనలు కొన్ని జపానీయసేనలవెనుకచేరి రెండు పట్టణములను పట్టుకొని పడమటిచెకియాన్గలో జపానీయసేనలకుగలరాకపోకలసౌకర్యములను భగ్నముగావించుచున్నారు-ఫూకౌన్గ, యిప్ర, యున్గవాన్గ అను పట్టణాలనుకూడ చైనీయులాక్రమించినారు-ఈ పట్టణాలన్నియు చెకియాన్గ ప్రధానపట్టణమగు హాన్గచౌకునైఋతినుండి ఆగ్నేయదిశవరకు ఒకవలయముగానున్నది-కిన్హ్వా, లాన్సి, టాన్కి యా న్గటుచ్ఛాన్గలవద్ద జపానీయసేనలను చైనీయులు చీకాకుపెట్టుచున్నారు-

కియాన్గ్సిరాష్ట్రములో మూడుజపానీయదళములు చెకియాన్గసరిహద్దునుండి నూరుమైళ్ళదూరములోనుండు క్వేకివద్దకుచేరుచున్నవి-ఇన్గ్వాన్గ పుపట్టణముమీద జపానీయసేనలు దెబ్బవేయబోగా చైనీయులువాటినెదురుకొట్టిరి-ఇపుడుకిన్కియాన్గవాన్గనుల సమీపములలో పోరాటములుజరుగుచున్నవి-చన్గనదితూర్పుగట్టునందు జపానీయసేనలవెనుకనుండు చైనీయసేనలు ఉత్తరముఖముగాపోవుచున్నవి- అవి క్వాన్గసులవద్ద జపానీయసేనలతో పోరాడుచున్నవి.

తూర్పుహోనానురాష్ట్రములో జపానీయులు లాయిచెన్గలనుండి దక్షిణముగా పోవుచున్నవి-

జపానీయ విమానాలు జూను ౧౧వ తేదిన కియాన్గ్సిరాష్ట్రములో లాన్చాన్గటిహాను, తున్గ మ్స్టుపట్టణముల పైభాగమున పరిశీలనచేసినవి- ఉత్తర ఫూకియన్రాష్ట్రములో ఫూచెన్గమీదను, చెకియాన్గనుండి కియాన్గ్సికిపోవురైలుమార్గమునందలి కొన్నిచోట్లమీదను బాంబులువేసినవి-జూను ౧౨వ తేదిన మ్యున్గ్సిరాష్ట్రమందుఉత్తరభాగమున నుండుక్వేలిను నగరముపై జపానీయవిమానాలు దాడిచేసినవి-

ఆస్ట్రేలియా

ఆస్ట్రేలియాప్రాంతములో న్యూబ్రిటనులోని రాబౌలువద్దను గాస్మాటావద్దను ఉండువిమానాశ్రయాలపై ఆస్ట్రేలియావారివిమానాలు జూను ౧౨వ తేదిన బాంబులనువేసినవి-

ఆస్ట్రేలియాప్రాంతములో పోయినమార్చినెల మొదలుకొని ఈమే నెలాఖరు తేదివరకు ఆస్ట్రేలియాపైదండయాత్రచేయుటకు వీలగునట్లుముఖ్యస్థలములలో సేనలను, విమానములను యుద్ధపరికరములను చేర్చుటయున్నగు సన్నాహములను చేయుచుండిన జపానువారలను అమెరికావారివిమానాలును, నౌకలును, ఆస్ట్రేలియావారి విమానాలను కొట్టుటవల్ల కలిగిననష్టములును, పోరాటమువివరములును ఇపుడు అమెరికావారిచే ప్రకటించబడినవి- కోరల్ సముద్రమునజరిగిన నౌకాయుద్ధమునందు జపానీయుల ౧౭యుద్ధనౌకలును అమెరికావారివిమానదళములకు సముద్రములోమునిగిపోయినవి- జపానీయులవియుద్ధనౌకలతోకలిపి మొత్తముమునిగినవిచెడిపోయినవి ౩౭ అయినవి- అమెరికావారొకడిస్ట్రాయరును, ఒకటాంకరునౌకనుమాత్రము కోల్పోయిరి.

పోయినమార్చినెలప్రారంభములో జపానీయులున్యూగినీదీవియొక్క దక్షిణతీరమునందలి

పోర్టుమోర్స్బిపై దాడిచేయునాయత్తమై ఆదిక్కువిలోనికేవాను రేవునందును సాలమావా రేవునందును సామగ్రినౌకలనుయుద్ధనౌకలను చేర్చుచుండుటను ఆస్ట్రేలియాపక్షమువారు చూచినారు- అది మొదలుకొనివారివిమానాలు సాలమావామీదను లేమీదను బాంబులనువేయుచుండినవి- ఈ దెబ్బలవల్ల సముద్రములోమునిగినట్టియు, చెడిపోయినట్టియు జపానీయనౌకలు ౨౦అనిఇపుడు ప్రకటించబడినది ఈదెబ్బలవల్లజపానువారయుబంటిప ముద్రమ్మార్గానదక్షిణముగాపోవు ప్రయత్నమును రెండునెలలకాలము ఆపియుంచిరి.

ఏప్రెలునెలలోజపానువారు సాలమన్దీవులలోను లూయిసియాదదీవులలోనుదాడిచేయుటకై సన్నాహములు చేసికొనుచు మేనెల ప్రారంభములో సెమ్మదిగా కదలనారంభించిరి- ఈరెండుదీవులయందును జపానీయులు విమానాశ్రయములనుసంపాదించుకొని కోరల్ సముద్రమునందు తటను తిరిగిపరిశీలనచేయగలుగుచుండినవి- మే ౯వ తేదిన అమెరికావారు సాలమన్దీవులలో తులాగిరేవువద్దసేనలుగల జపానీయనౌకాదళమును చూచివానిపైదెబ్బతీసిరి

దీనివల్లమునిగిపోయినట్టియు చెడిపోయినట్టియు జపానీయనౌకలసంఖ్య ౧౫, ౬విమానాలు కూడవారివిచెడిపోయినవి- అమెరికావారివి ౩విమానాలుచెడిపోయినవి-

మే౭వ తేదిన అమెరికావారివిమానాలు లూయిసియాదదీవులవద్దజపానీయులపై దెబ్బతీసివారిఒకవిమానవాహకనౌకను, ఒక క్రూయిజరునుముంచివేసినవి- జపానువారలు ఎదురు దెబ్బలవేసిరి- ఈపోరాటములో ౭౫జపానీయ విమానాలును ౬అమెరికావిమానాలునునష్టమైనవి- ఆదేరోజుజపానీయవిమానాలు ఒకఅమెరికాటాంకర్ నౌకను దానివెంటనుండిన డిస్ట్రాయరునౌకనుముంచివేసినవి- మే ... కనులుమరొకజపానీయవిమాన ... ముంచివేసిరి. జపానీయులు ... నవాహకనౌకనొకదానిని ... రి- అభసుమనౌక ము... పుడమ్యెను-

ఇప్పుడుపూర్తి దండయాత్రజరుగ పక్షమువారు చరిత్ర-

వి ద్యే కనాకలు ! అందుకల రచించిన ...

అల్లూ.. జపానీయ . గోదీవులలోని నా- నన్యా-సర్వ అమెరికావాలలో ... తెంచుచున్నవి- ...

తైరెలోనుబుకుతీర్చుకొనుటకుగాను జపానీయులు ఇపుడుఅల్యూషియన్దీవులపైకి పోయినట్లుకొందరుఅమెరికనులు చెప్పుకొనుచున్నారు-

రష్యా

రష్యాలో ఖార్కోవురంగంలోను క్రిమియారంగంలోనుజర్మనులు సేనలను కేలకొలదిగా తెచ్చి కుమ్మరించుచుభీషణయుద్ధములసాగించుచున్నారుగాని క్రొరలింతవరకు చెప్పదగినదేదియు సాధించజాలనంతతీవ్రముగా రష్యనులు ప్రతిఘటించుచున్నారు- సెబాస్టపోలుపైఇపుడు జర్మనులుక్రిమియాలో యుద్ధముచేయుచున్నారు-ఈ జర్మనుసేనలను రష్యనుగొరిల్లాసేనలు వెనుకభాగములందుచేరి చీకాకుపరచుచున్నవి

లిబియా

లిబియాలో బీర్‌హాషీంనుండి బ్రిటిషుసేనలు వచ్చినవని గతసంచికలో మాచియుంటిమి దీనివల్లకలిగినఫలితము లేవనగా-౧-జర్మనుసేనలకు కావలసినసరఫరాలువచ్చుటకుగల ఆటంకర్యములో ... గినట్లయినవి- ౨- జర్మనుసేనలిపుడు బీర్‌హాషీంనుండిపెద్దకాల్బలమును ముందుకు చొచ్చి పంపివేయ గుచున్నది-౩-బ్రిటిషువారు దక్షిణములో తమకు మూలస్థానమును కోల్పోయినవారలైనారు-

జర్మనుసేనలు జూను ౧౧వ తేదిన నైట్సుబ్రిడ్జి నైటుకులలో ౬మైళ్ళదూరమున ఉండు హార్మాటునుబీరుహాషీంకు మధ్యరోసికొని పోరాడను-అక్కడిబ్రిటిషుసేనలు వాటినెదిరించిపోరాడ ... ర్యాంకుతూర్పున ఉత్తరముఖముగా పటపన్నైము-౧౧వ తేదిరాత్రి హార్మాటువద్ద పోరాటమాజరిగెను-ఈ సేనలు ఎల్ ఆడెంవైపు పోవుచున్నట్లుకనపించుచున్నది- జూను ౧౨వ తేదినాడు ... ఎల్ ఆడెంకు దక్షిణమునకున్నైపోరాటమయి జరిగెను-ఎల ఆడెం ... జర్మనులుపోగా తరిమివేయబడిరి-అంతటజర ... నుచుట్టుకొని ఆక్రమించి ... బ్రిటిషుసేనలెదిరించి పోరాడినవి దలకొని నైట్స్‌బ్రిడ్జివరకు టాంకులనుఉన్నవి-వా... డుచున్నవి-జర్మను దిశకుపోయి బాటను ... న్నది-ఇ...

బ్రిటను, జర్మనీలు

శీతోష్ణస్థితి అనుకూలము గా ఉండనందువల్ల జర్మనీపై బ్రిటిషువిమానాలదాడులను గురించిన పెద్దవార్తలేవియులేవు- ఇంగ్లాండుపై కొద్దిగామాత్రమే జర్మనువిమానాలదాడులుండెను-

మళ్లీఅనేకవేల అమెరికనుసేనలు బ్రిటిషుతీరమువచ్చి ఉత్తరఐర్లాండునందలి ఒకరేవులోదిగినవి-కనడానుండిసేనలు మరికొన్ని వచ్చి బ్రిటనులోదినవి,

నౌకా విఘాతాలు

"బలింగస్"అను బ్రిటిషు జలాంతర్గామిఒక జర్మనుజలాంతర్గామి మధ్యధరా సముద్రంలో రెండుఇటాలియడిస్ట్రాయరునౌకలు సముద్రములోమునిగిపోయినవి,

స్వీడను దేశరక్షణవ్యవస్థ

౧౮కోట్లపౌనులఖర్చుచేసి స్వీడనులోదేశరక్షణవ్యవస్థను సరిగాచేయుటకు అయిదేండ్లప్రణాళికయొకటి జూను ౧౨వ తేదిన స్వీడను దేశరక్షణసమితిచే ఆమోదించబడినది.

యూరపులో రెండవయుద్ధరంగము నెదుర్కొనువర్పాట్లు

యూరపుఖండములో జర్మనులాక్రమించిన ప్రదేశములోనికి బ్రిటిషుసేనలుప్రవేశించి రెండవయుద్ధరంగమును కల్పించగలవని భయపడుచు జర్మనులు ఆప్రదేశమందంతటను రక్షణసన్నాహమును చేసికొనుచున్నారు-సముద్రతీరమందు తటను పెద్దపెద్దతుపాకులను అమర్చినారు- వాటి వెనుకఒకొక్కచోట సముద్ర తీరమునుండి ౧౦మైళ్ళదూరము లోపలిభాగమువరకు రక్షణదుర్గములు నిర్మితమైనవి. బ్రిటిషుసేనలు ఆర్కిటిక్ప్రాంతమందు మర్మాన్స్కులోవచ్చి దిగు ... యుంచుటకై ... గపిరి

హైవయుద్ధముజరుగుచున్నది. ఉత్తరమున ముర్మాన్స్కుపైకి జర్మనువిమానాలుదాడిచేయగా ... యి కొన్నిమాత్రమే ఆపనిసాధించినవి-ఖార్కోవురంగంలోజర్మనులు డోనైటునదిని దాటినారనువార్త ధ్రువపడలేదు-

లిబియాలో జూను౧౩వ తేది మధ్యాహ్నము జర్మను సేనలకును బ్రిటిషు సేనలకును పోరాటము ఆక్రోమాకుదక్షిణములో జరిగెను బ్రిటిషుసేనలుకొన్ని జర్మనులవెనుకచేరి జర్మనుబందీలనుకొన్నిటినిపట్టుకొని, కొందరుజర్మనుఖైదుచేసికొనిరి-ఎల్ ఆడెంప్రాంత్యములో ... సేనయొకటి ఒకబ్రిటిషుసేనయొకటి ఒక సైనికదళముపై దెబ్బలనువేయగా అదకు నాకనుపారిపోయెను-ఎల్ ఆడెం ప్రాంత జర్మనువిమానాలు బ్రిటిషు సేనలకు సా చేసుబాటలను పాడుచేయ యత్నించు.

మాగురు దెబ్బతినలు రైలుబాటల త్రిసవ్యవస్థలు పాడుచేసినారన్నతప్ప జర్మనులచే ధురణదండనకు గురిచేరు.

కీ॥ శే॥ రాఘవేంద్రరావు

హైపాయి గారి క్రొత్త కావ్యనివంధు కేశరక్షణాఖపత్యముక శ్రు ష్టులైన ఈదుముకంటి రాఘవేంద్రరావుగారు నియుక్తులైనప్పటి నుండియు అస్వస్థులై యుండి పనిచేయలేకపోయిరి-వారిజబ్బు ... హారుతమస్వస్థానముకు మధ్యరాత్రి సమీపమునకువచ్చియుండగా ఇ ౧౧వ తేదిమధ్యాహ్నము మరణిం

...

హైదరాబాదు పురపాలక ... తెలియజేయుచున్నారు ... ఇచ్చినట్లు యుద్ధంలకెక్కు ...

జాగీరు రైతుల హక్కులు

(కొండా వేంకటరంగారెడ్డిగారు, అడ్వొకేటు)

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

బి. మాధవరెడ్డి, జాగీరుదారు, కొండపూరు

[illegible]

హైద్రాబాదు శాంతిరక్షణ నియమాలక్రింద అభియోగము

(స్వ వి) కరీంనగరము, ౮-౯-౧౩౫౧

కరీంనగరము తాలూకాలో ప్రొద్దుటూరి సుల్తానుపూర్ కు చెందిన గ్రామములో జలపుల రాంగోపాల్ రావు గారియింటిని న్యాయస్థానముఆజ్ఞపై (కరీంనగరము స్టేషను హౌస్ అమీను సోదాచేసి కొన్ని నిషేధించిన కరపత్రములు దొరికినవని హైద్రాబాదు శాంతిరక్షణ నియమాలకి అనుగుణముగా కరీంనగరము మున్సిఫ్ కోర్టులో చాలాను చేసెను. రెండుదినములు తర్వాత నిన్న 3 అమర్దాదునాడు విచారణ ప్రారంభమైనది. కొందరివాఙ్మూలములు గైకొనబడిన వాఙ్మూలములలోని ముఖ్యభాగములక్రిందివి దిగా తెల్పబడినవి

ప్రథమమున కరీంనగరము పోలీసు అమీను వాఙ్మూలము నొసంగుచు అయ్యారు (శ్రీ నాథాంధ్రి) నిలయము కలదని దానిలో కొన్ని కరపత్రములు మరియు రాంగోపాల్ రావుయింటి సావడిలో శ్రీనిజాంప్రభువర్యుల పటము తలక్రిందుగా ఆంధ్రకేసరియనుపత్రికలో చుట్టిపెట్టబడినది. నిషేధింపబడిన కరపత్రము దొరికెననియు అలంకరించి రాంగోపాల్ రావుగారి అడ్రసుగల కవర్ అతుకుతో కేసుంచెననియు, బంకుకరించిన ఐ-డీ శ్రీప్రభువుగారిపటమును తోపగా ఆంధ్రక్రిందపడెననియు, తర్వాత గులాందస్తగీరు ఒకపంచు దానిలోనికొని ఇతరపంచువులు తనముందుకు తెచ్చిరనియు లైబ్రరీలో దొరకిన కరపత్రములు నిషేధించబడినదికావుకాని ఆక్షేపణీయమైనవనియు, పంచునామగురించి [పదిహైన్స్ శరమున] వస్తువులాఫ్రమునుండి పంచులను తీసుకొని కొండ్రగామములందు ఒకఫర్లాంగుదూరమున తామ అనగా పంచువులను పోలీసువారును పరస్పరము సోదాచేసుకొనిరనియు, రాంగోపాల్ రావుఇల్లు తనకును మరియుపంచులకును యెంతమాత్రము తెలియదనియు, (న్యాయస్థాన నవాల్ ప్రశ్నపై కొంతఆలస్యముతో) ఒకకానిస్టేబుల్ ద్వారా తెలిసికొంటిననియు వాక్రుచ్చిరి-

తరువాత గులాందస్తగీరు (పంచు) తనవాఙ్మూలమునొసంగుచు తనను తనయింటినుండి తెల్లవారు దనుకనచ్చువరకు యేమియు తెలియకుండ పోలీసువారు తీసికొనివచ్చిరనియు, అంతటను తనకు రాంగోపాల్ రావుఇల్లు మరియు రాంగోపాల్ రావుగారును యెంతమాత్రము తెలియదనియు, అయ్యారిలో వెళ్లినతరువాత పంచువులలో నొకరు తెలిపిరనియు రాంగోపాల్ రావు వసారాలో శ్రీప్రభువుగారిపటము తాను కదలించగా పటము క్రిందనుండి ఆంధ్రకేసరిపత్రిక క్రిందపడినదనియు దానిని బందేసాహెబు తెచ్చి అమీను గారిముందుకు తెచ్చిరనియు, లైబ్రరీలో కూడా కొన్ని కరపత్రములు దొరకినవనియు తెలిపిరి

పిమ్మట ఆగ్రామానికి సంబంధించిన కొద్ది అమీనుగారు తనసాక్ష్యములో రాంగోపాల్ రావు ౧-తేదీలో సత్యాగ్రహములో అరెస్టు చేయబడినాడని తమకద్దికి వరంగల్ నుండి ౧౯తేదీలో ఒక సర్క్యులరు పత్రము వచ్చినదనియు అయ్యారింట్లో గ్రంథాలయము ౧౩౫౧లో స్థాపించబడినదనియు తానుమాత్రము ౧౩౫౧లో కొద్దిరోజులు ప్రవచించిరనియు అప్పటికి డి సెక్రటరీ లైబ్రరీపై ఒకచూపు ఉంచిరనియు చెప్పిరి

తర్వాత మరొకసాక్షి రానందున మళ్లీ ౧-౨ అమర్దాదు ౧౩౫౧ వ తారీకు వాయిదా వేయబడినది

— —

ముస్నూరుకాపు వసతిగృహము

హైదరాబాదు- దక్కను

గతసంవత్సరము శిక్షణవిద్యార్థులు వసతిగృహములో చేరి లాభముపొందిరిగాన ఈసంవత్సరము చేరదలచినవిద్యార్థులు త్వరలో ఈ క్రిందివిరునామావారికి దరఖాస్తులుపంపించి వసతిగృహములో చేరి లాభముపొందగలరు

సేరిజగన్నాయకులు,
అధ్యక్షులు
రాజాప్రతాపగిర్జి కోఠి
హైదరాబాదు(దక్కను)

కావలెను

తెలుగు, ఇంగ్లీషుభాషలలో కంపోజు చేయుటకు, మంచి అనుభవముగలిగిన "కంపోజిటర్లు" కావలెను వారి వారి అర్హతలనుబట్టి వేతనములు నిర్ణయింపబడును. కోరికగలవారు తొందరగా స్వయముగావచ్చి యీక్రిందిచిరునామాగలవారితో వివరములను తెలుసుకొనవచ్చును.

మేనేజరు
గోలకొండపత్రిక,
త్రూపుబజారు
హైదరాబాదు [దక్కను

ఎనిమిదిస్థానాలవాగ్దానం

——

రావు-రెడ్డి, ఒడంబడిక
(స్వ-వి)

ఆదొకతెరతీసుకనాటకం ప్రౌఢ అధ్యక్షులగు రావినారాయణరెడ్డి గారొకనాడు ఎన్నికలకుముందు ఒరంగల్ వెళ్లినారు. శ్రీమాదిరాజు రామకోటేశ్వరరావు గారితో కలిశినారు- మిమ్ము నేనుఅధ్యక్షునిగాచేయిస్తాను. అయితే బామాటపైనసేమీరు నడచుకోవాలి లేకుంటె నెవళ్ళ అందరున్నూ మళ్లీ అధ్యక్షపోటీకినిలువమంటున్నారు, ఏమంటావు"అనిఅన్నారట- రావుగారు "ఓ అల్లేకానిరెడ్డి గారూ"అన్నారట! "అటయితే మాందుమీకార్యకారిణీవర్గములో నాలుగు సీట్లు వర్గమువారు రాకుండి ఉండకలెను-నేనుమాటించినవారినిమీరు తీసుకొనితీరవలెను-దీనికేమంటారు అని రెడ్డిగారన్నారట- "ఓఅల్లేలే"అని మరల రావుగారు వెంటనే అంగీకరించినారట- "మరి అట్లైతేమీరుప్రమాణంచేస్తారా" అనిరెడ్డి గారు "ఓ,ఇప్పుడే చేస్తా"అనిరావు గారు "అటుకాదు హైద్రాబాదులో ఒకప్రామాణికమువలె వాంఛనియొదుటప్రమాణంచేయవలెను" అనిరెడ్డిగారు "సరేఅల్లేచేస్తాను" అనిరావుగారన్నా సంభాషణముగించుకొని అప్పుడేదొరికిన రైలును ఎక్కి హైద్రాబాదుకువెళ్ళినారట-రు-రా-శ్రీ మాడపాటి హనుమంతరావు గారియెదుట వాగ్దానాలుఅన్నీ ఆయినతర్వాత శ్రీరామకోటేశ్వరరావుగారు "నాతిచరామి" అనిరెడ్డిగారిచేతిలోనిసి వెళ్లిపోయినారట-

ఇంకేముంది రావు గారిపేరుకి పారబైంది-ఏక వాక్యంగాజాంతలు ఆంధ్రుల ప్రతి ధులుగాఎన్నిక పరించినారు-ఈమధ్యకాలములో ఎన్నెన్నోవిషయాలుజరిగినవి- అందుకొన్నిపత్రికలలో రావే వచ్చినవి-

శ్రీరావినారాయణరెడ్డి గారు మన ఒడంబడిక సుమరచిపోయ్యాపుదుమాఅని మందలించినారట ఆమ్మావురచిపోడమే!అనిరావుగారు గతశుక్రవారం హైద్రాబాదుకువెళ్లినప్పుడు అన్నారట-ఇప్పుడురావు గారికి శ్రీరెడ్డి గారితన కాంగ్రెసువర్గం వారిని ఎనిమిదిమందిపేర్లను అధ్యక్షులవారికి ఇచ్చినారట. ఆఎనిమిదిమందిలో ఒకడాక్టరుపరీక్షకు వచ్చినవిద్యార్థికూడు- కాంగ్రెసువాదులు శాస్త్రిగారున్నారు- కాంగ్రెసురాజబహద్దుర గౌడుగారున్నారు-స్వయంగా కాంగ్రెసురావినారాయణరెడ్డిగారిపేరుమరిచిపోకుండా వ్రాసినారు-ఇంకా ఇచ్చుటిక్కుడుకాంగ్రెసు చేరియున్నారు- ఒకపెద్దమనిషిఅధ్యక్షులవారిని ఏమండీమీరుమీ ఇష్టం వచ్చినవారిని తీసుకొందురా లేక ఈవ మందిని తీసుకొనితీరవలసిందేనాఅని అడిగితే "ఆ మాట నేనురెడ్డిగారితో ప్రమాణంచేశినాను. నామాట నిలబెట్టుకొంటాను"అనిఅన్నారట"అట్లైతే ఇది నిజమునిర్ధంకాదా!" "అదేమన్నా కానీ నేను మాటయిచ్చినాను మాటతప్పను"మరిఅధ్యక్షులు మీరాలేక రావినారాయణరెడ్డిగారా లేక కాంగ్రెసువర్గంవారా?" జవాబులేదు-

---

తిరువాన్కూరులో స్త్రీ విద్య

వాస్తవముగా తేదిన తిరువాన్కూరు దివానుసర్ సి-పి-రామస్వామి అయ్యర్ గారు మ వ. పేరు పార్వతీబాయిగారిపేర ట్రైండుచేస్తున్న హైస్కూలుకును, ఘ-వ-రాజకుమారికార్తీకేయతిరాల్ గారి పేర కట్టించిన హైస్కూలుకును ప్రవేశోత్సవము అను జరుపుచు నిట్లుచెప్పిరి

"స్త్రీవిద్యవిషయములో తిరువాన్కూరు ముందట మార్గమును తొలిచినది- నేడుతిరువాన్కూరుపురుషులు విద్యయందేగాక స్త్రీవిద్యలో కూడ ఆశాజనకమునంటని కలదన్నచున్నది- ఈ స్త్రీవిద్యాసంస్థల అధికారులు విద్యార్థినులకు ఆరోగ్యమారోగ్యయు ఉత్సాహము యొక్క యావశ్యకతయును ననస్సునకాటుకొనునట్లు చేయవలెను"

——

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర నిజ జ్యేష్ఠ శు॥ ౪ గురువారము

మన జైళ్లు

జైళ్లు అనగా కారాగారములు ప్రభుత్వము సేవంత ప్రపంచములో ఏర్పడినతర్వాత కనిపెట్టబడిన ప్రతిష్ఠలుగా కనబడుచున్నవి. సంఘమునకు నష్టము కలిగించే వ్యక్తులకు భయము, బుద్ధి కలుగుటకున్నూ, వారిని ఇతరాది అట్టి దుష్టశాలుకల ఇతరజనులు బుద్ధిమంతులుగా ఉండుటకును ఈ జెయిళ్లు సృష్టింపబడినవి. దొంగతనము, హత్యలు, దోపిడీలు, స్త్రీలను చెరచుట, ఇండ్లకు గుల పెట్టుట, హింసచేయుట ఇట్టివన్నియు సంఘమునకు అపకారమైనట్టివి. ఇట్టి చర్యలను చేయువారిని జెయిళ్లలో వేయుదురు. అయితే జెయిళ్లలో వేసినతర్వాత వారిని మర్యాదగా కూర్చున బెట్టి తిండిపెట్టినచో దేశములో నుండే ముష్పాతిక జనము జెయిళ్లకే పోయ్యేవనుకొనే చేయగలరు. అందుచేత జెయిళ్లంటే ఎంత భయము భీభత్సము, అవమానము, అవస్థ కలుగవలెనో అంతయును ప్రభుత్వమువారు ఏర్పాటు చేసినారు. సాధారణముగా దుర్మార్గాలు చేయువారు జెయిళ్లనుండి ఏలైతే పారిపోతారు. కావున వారికి కాలికొద్దీ ఉరకకుండా రెండు కాళ్లను సంకెళ్లు వేయుదురు. చేతులకు బేడీలు వేయుదురు. వారిని దిట్టమైన గదులలో తాళము వేసి భద్రపరచుదురు. వారిని మోటు తిండి సగము కడుపునకు పెట్టుదురు. ఖారితో కష్టచాకిరీ చేయింతురు. అవసరమైతే పాకీ దొడ్లను ఊడ్పింతురు. మోటు కొట్టింతురు. విసిరింతురు. దంచింతురు. త్రవ్వింతురు. బండ కొట్టింతురు. ఈపనులను ఊపిరి తిరుగకుండచేయుటచే ఇక బుద్ధివచ్చింది దేవుడా ఇకయిట్టిపనులకు రాకూడదని వారిచే అనిపింతురు. ఇట్టి నిర్బంధమువల్ల ప్రపంచానికే మిలాభము కలిగింది అని ప్రజ్ఞావంతులు ఆలోచించక పోయిరి. ఇట్టి నిర్బంధాలవల్ల దుర్మార్గులు మంచివారైరా? ప్రపంచచరిత్రలో ఎచ్చటను ఇట్టివారు మంచివారైనట్లు కానరాలేదు. ఈ అపరాధపరులు ఆత్మగౌరవమును కోలుపోయి సంఘమునుండే బహిష్కృతులై సిగ్గువదలి బాహాటముగా దుర్మార్గవృత్తిని మరింకను ఎక్కువగా చేసిన నిదర్శనలే ఎక్కువగా కనిపించుచున్నవి.

ప్రపంచమందలి నాగరిక దేశాల లో అపరాధము చేయువారినిగురించి అంతరితో కాకున్నను ప్రజ్ఞావంతులలో భావ పరివర్తనము జరిగినది. ఈ అపరాధములకు మూలకారణమేమి? అవిద్య, అజ్ఞానము, అవసరము అనునవే అపరాధాలకన్నింటికిని మూలకారణము. ఒకడు ఎన్నో అవస్థలుపడి మంచిజీవనం చేయదలంచును అవకాశములు లేక బాధపడును. జీవించుటకై తుదకు దొంగతనాలు మొదలుపెట్టును. ఒకడు కలిమియున్నా కతవ్వులుచేయును. బుద్ధిచాంచల్యముచేత స్వార్థపరతచేత ఇతరుల హింసించును. కామాంధకారము ఎక్కువైపరిమితమైన శిక్షణములేక స్వేచ్ఛాచారిగా బ్రదికినవాడు వ్యభిచారము, బలవద్గమనము, మోసములు, కుట్రలు చేయును. ధనికుడైనవాడు ధనగర్వముచేతను, ధనము చే తనతప్పులను తప్పించుకొనుట్లు అధికారులకు లంచాలిచ్చి తప్పించుకొనగలనను దర్పముచేత దుర్మార్గములకు మున్నగు పనిచేయును. కావున అపరాధులకు సరియైన శిక్షణనిచ్చి బోధచేసి, వారిని సన్మార్గములో తేవచ్చునను సిద్ధాంతము నాగరిక ప్రపంచమందు ప్రబలుచున్నది. ౧౬ ఏండ్లలోపలి బాలురు నేరములు చేసిన వారిని జెయిళ్లలో వేయక శిక్షణాలయములందుంచుట యీ సిద్ధాంత ఫలితమే?

రష్యాదేశములోని జెయిళ్లు ప్రపంచమందెచ్చటను లేనట్టి క్రొత్తపద్ధతిపై నడిపింపబడుచున్నవి. అపరాధులను సంస్కరించవలెనే కాని మరింత నీచముగా చూచి హీనులనుగా చేయరాదను భావనయే రష్యాలో ప్రధానముగా పాటింపబడుచున్నది. అపరాధులను జెయిళ్లలో వేసిన వారికి కఠినమగు కాపలా లేదు. వారాని కొకమారు వారు తమ తమ యిండ్లకు పోయిరావచ్చును. వారు ఒక పత్రికను కూడా నడుపుచున్నారు. జెయిలు అధికారులలో పాలుంటే వాటిని ఆ పత్రికలో విమర్శింతురు. వారొక సంఘముగా ఏర్పడి దానికి నియమాలు ఏర్పాటు చేసుకొని నడుపుకొనుచున్నారు. వారి న్యాయమైన అవసరాలను జెయిలు అధికారులు తీర్చుచున్నారు. వారికి వృత్తివిద్యను జెయిళ్లలో బాగా నేర్పుచున్నారు. అట్టి వృత్తివలన వారు సిద్ధముచేసిన వస్తువులను అమ్మించి ఖర్చులుపోగా మిగిలినపై కాన్ని వారికి ఇచ్చుచున్నారు. జెయిలునుండి ముక్తి పొందినతర్వాత వారా పైకముతో తాము నేర్చుకొన్న వృత్తిని సాగించి స్వతంత్రముగా బ్రదుకుచున్నారు. ఈ పద్ధతివలన రష్యాలో నేరములు చాలా తగ్గిపోయినవి.

రష్యాలో ఎంత కారాగార స్వాతంత్ర్యమున్నదో భారతదేశములో అంత కాఠిన్యత గలదు. మన హైదరాబాదులో నేరములు చేయుజాతులు (Criminal tribes) ఏర్పాటైయున్నవి. దొమ్మరి, వనాది, ఎరుకల, లంబాడి, కమ్మమున్నగునవి సుమారు ౨౦ జాతులవరకు నేరము చేయుజాతుల క్రింద పరిగణింపబడుచున్నవి. అంటేమన ప్రభుత్వమువారు హిందువుల పౌరాణిక కర్మసిద్ధాంతమును నమ్మినారన్నమాట. కర్మముచాలక పైనేరాలజాతులలో ఒకడు పుట్టితే చాలును. వాడు చదువుకొననీ, బుద్ధిమంతుడు కానీ, ధనికుడు కానీ, గౌరవముగా జీవింపదలపనీ, ఏమైనాసరే వాడు నేరముచేసే జాతివాడు! వానిపై పోలీసువారు ఒకకన్ను పెట్టియుండవలె. ఇంకాపనైనా మాట్లాడితే వాడు ఊరువిడిచి ఇంకొక ఊరికిపోతే పోలీసువారి సెలవు పొందవలెను. వాడుం డేఊరిలో దొంగతనాలు అయితే మొదలు వానిని నేరతిరించి పలుకరించి విచారింతురు! ఇదీ అనాగరిక పద్ధతి దీనిని కావున ముందే తొలగించవలెను.

బ్రిటిషిండియాలో సాధారణముగు అపరాధాలు శిక్షాస్మృతికిని హింసోద్భవన్యాయములకును సంబంధించిన నేరములు చేయువారేకాక రాజకీయాపరాధములు చేయువారు కాంగ్రెసువారి పుణ్యాన లక్షలకొలదిగా పెరిగిపోయిరి. లక్షల కొలది జనులు జెయిళ్లలోపడి క్రుమ్మి అవస్థలుపడివచ్చిరి. వేలకొలది మందిని బ్రిటిష్ ప్రభుత్వము వారు విచారణ లేకుండగనే అనుమానముపై పట్టుకొని జెయిళ్లలో మూసివేసిరి. రాజకీయాపరాధములకును హింసామూలకాపరాధములకును హస్తిమశకాంతర మున్నది. ఒకటి స్వార్థత్యాగముకలది. ఇంకొకటి స్వార్థముతో కూడినది. ఒకటి పరోపకారార్థమై చేయబడునట్టిది. ఇంకొకటి పరాపకారార్థము చేయబడునట్టిది. ఒకటి ప్రభుత్వ అన్యాయాన్ని ఎదురించునట్టిది. ఇంకొకటి సంఘముపై అన్యాయమును సాగించునట్టిది. ఒకటి నైతిక యుక్తమైనట్టిది. ఇంకొకటి నైచ్యతతో కూడినట్టిది. అయితే ఈవిధముగా ప్రభుత్వము భావించదు. అది సహజమే. రాజకీయాందోళనపరులు ప్రభుత్వముతో నే ట్లాడువారైరి. ప్రభుత్వము అందో కపటము. వివాదపడు పక్షాలవారు ఎచ్చటను ఎదిరి వారిని మంచివారనుట వినినామా? అయితే ప్రభుత్వమునకు బలమున్నది. శక్తియున్నది. అందుచేత తమయిష్టానికి వ్యతిరేకముగా వర్తించువారిని నిర్బంధించును. నిర్బంధించితే తప్పులేదు. రాజకీయాందోళనము చేయువారి కారణము న్యాయమైనదైనట్లైన కొన్ని యేండ్ల తర్వాత వారివంటివారే బహుళముగు దురు. అప్పుడు ప్రభుత్వము లొంగిపోవును. కాని వచ్చిన ప్రశ్న యేమంటే రాజకీయ నిర్బంధితులను జెయిళ్లలో వేసినప్పుడు వారినే విధముగా చూడవలెను?

పరస్త్రీని చెరిచినవాడు, నరహత్య చేసినవాడు, మందియిండ్లను వారి కిరసనాయిల్ డబ్బాలతోనే అంటుపెట్టి ఆనందించేవాడు రాజకీయాందోళనపరుడు, అందరును ఒకేదర్జాలోనివారేనా! విద్యరాని దుర్మార్గులతో విద్యావంతులను సరిపోల్చుట సరియగునా? నీతిబాహ్యమైన పనులను చేయువారితో సంఘమునకై తమబుద్ధికి ఉచితమని తోచినరీతిగా ప్రభుత్వమును తీవ్రముగా విమర్శించువారిని జతచేయవచ్చునా? కత్తులతో ఇతరుల తలలను పగులగొట్టువారిని మాటలతో మర్మముల భేదించువారిని ఒకేవిధముగా జోడింపవచ్చునా? ప్రభుత్వమువారి దృష్టి ప్రకారము రాజకీయాపరాధులు నీతిబాహ్యులగు అపరాధులకన్న చెడ్డవారుగా ఉండవచ్చును. అందుచేత వారిని క్రూరముగా కష్టపెట్టితే అట్టిభావాలుకలవారగు ఇతరులలో ఈ అంటుజాడ్యము వ్యాపించకపోవచ్చునని తలతురేమో? నిజముగా రాజకీయాందోళనము ఒక పెద్ద అంటుజాడ్యము. దాని నెంత అణచితే అంత విపరీతముగా అది వ్యాపించుకొనిపోవును. రాజకీయాపరాధులను ఎంత అవమానపరచితే అంత యెక్కువగా వారిని సంఘము గౌరవించును. రాజకీయఖైదీలకు సకల సౌకర్యాలుకోరే హక్కులేదు, నిజమే. వారు అన్నికష్టాలకు సిద్ధపడి తమపూనికను ప్రారంభించవలసినవారై యుందురు. కాని సంఘమునస్థానవారికి అర్హమైన స్థానమిచ్చుటకై ఆందోళనము చేయు హక్కు కలదు. వారికి రొట్టెలేయిత్తురు గాక. అవి పుచ్చినవికాక ఇసుకతో కూడినవికాక పురుగులతో చేరినవిగాక పరిశుద్ధమైనవిగా ఆరోగ్యకరమైనవిగా నుండవలెను. వారికి బేడీలు వేసె అవసరమెందుకు? వారు జెయిలులఖడ్డీలు ఊడపెరికి గోడలు లంఘించి పలాయనము నుచిత్తగింతురా? లేదు. అటుచిత్తగించినచో వారు మామూలిదొంగలవంటి ఖైదీలై పోవుదురు. మరెందుకీ హస్తకంకణాలు! పాదనూపురాలు!! వారిని అవమానము చేయుటకా! వారికవమానము ఎన్నటికినీ లేదు. అట్లైతే ఇంకానాలుగుకడియములను నాలుగు గోలుసులను ఎక్కువగా తొడిగించి అలంకరించుడు. సంఘమువారిని నాల్గంతలు హెచ్చుగా పూజించితీరును! కావున బేడీలుతీసివేయండి. వారికి ఆరోగ్యకరమగు ఆహారమియ్యండి.

విజ్ఞానవర్ధని.

క్షమాపణకు ఫలితము

మహారాజా అనంగపాలురాజా క్రీ-శ. ౧౦౧౯ సంవత్సరమువాడు పంజాబుదేశాన్ని గెలిచి ఆక్రమించి అచ్చటనుండి రాజుచేసెను. తుదకు మగధరాజైన బలాదిత్యుడు అతనితో యుద్ధముచేసి వాన్ని ఓడించి ఖైదీగాపట్టుకొనెను. అది క్రీ-శ. ౫౩౦ లో జరిగెను. పట్టుకొనితలకొట్టలేదు. అది హిందూరాజులు సేర్చుకొన్నవిద్య. అతడున్నూ సాటిరాజని అతన్ని గౌరవించి మన్నించి చాలా మర్యాదతో స్వదేశానికి పంపెను. కాని అహంకారముతో మరల కొంతకాలములోనే కాశ్మీరదేశముపై ద్రోహము చేసి మోసముచేసి దండెత్తి రాజును తలగొట్టి ఆరాజ్యాన్ని ఆక్రమించుకొనెను. ... ...

మరొక క్షమాపణ ఫలితము

సుల్తాన్ షహాబుద్దీన్ గోరీ అనేఅతడు మహమ్మదు గోరీ అని చరిత్రలో ప్రసిద్ధికెక్కినవాడు, అతడు పలుమారు హిందూస్థానముపై దాడిచేసెను. ఒకతడవ చక్రవర్తియైన పృథ్వీరాజు తిలోరి యుద్ధంలో అతన్ని ఓడించి ఖైదీగా పట్టుకొనెను. వెంటనే అతన్ని గౌరవించి వదలివేసెను. తత్ఫలితముగా కొంతకాలములోనే గోరీ మరింత సైన్యముతో మరల ప్రత్యక్షమయ్యెను. కన్నౌజ, పాటణ, కాశ్మీర రాజులుకూడా అతనితోడ్పడి పృథ్వీరాజుకు ద్రోహం చేసిరి. వారి సహాయంతో పృథ్వీరాజును ఓడించి ఖైదుచేసి తలగొట్టెను. ... ...

ఇంకొక క్షమాపణ

మహమూద్ ఖిల్జీ మాల్వారాజు అతన్ని రాణాసంగా ఓడించి ఖైదుగాపట్టుకొనెను. అతనికి తగిలిన గాయాలకు సంగారాణా స్వయముగా కట్టుకట్టి మాసేవకు చికిత్సచేయించి అతన్ని గౌరవించి బహుమానాలిచ్చి పంపివేసెను. సంగారాణాగారు చనిపోయిన వెంటనే అతనికుమారుడగు రాణారతన్‌సింగుపై దాడిచేసెను. ... ...

ఆపటము, ఈపటము

ఔరంగజేబు చక్రవర్తికి ప్రబల ప్రతిస్పర్థులిద్దరు. ఒకడు దుర్గాదాసు, ఇంకొకడు శివాజీ. వారిద్దరు ఎట్లాఉంటారో పటాలు వ్రాయించిచూడవలెనని ఆజ్ఞాపించినాడు. చిత్రకారుడు వారిని చిత్రించినాడు. శివాజీ ఒక మెత్తకుర్చీపై కూర్చున్నాడు. దుర్గాదాసు గుర్రముమీద కూర్చుని క్రిందమొక్కజొన్న ఎర పాతీబు కాలుకుంచే రొట్టెలతో కుచ్చివాటిని అందుకొని తింటున్నాడు. ఔరంగజేబు రెండుపటాలు చూచినాడు. "శివాజీని ఎట్లయినా బోనులో వేస్తానుకాని ఈకుక్క దుర్గాదాసే నా పాలిటి శని గా దాపురించినాడు" అని అరచినాడు. ... ...

మరివారికి పనిచెప్పకుండా పెన్షన్ పొందినవృద్ధాధికారులవలె ఒకగదిలో కూర్చునబెట్టుమని ఎవరును చెప్పము. వారిలో పనితీసుకొనుడు. కాని ఎట్టిపని? వారితో మోటకొట్టించుట, మట్టిగంపలు మోయించుట, పాయిఖానా లూడ్పించుట తగునా? వారితో సాధ్యమగుపనులను చేయించుడు. వారిపై నిగరానీ చేయువారెవరు? సాధారణముగా పెద్ద నేరాలుచేసి పెద్దశిక్షపొంది చాలాకాలము జెయిళ్లలో ఉండే ప్రాత ఖైదీలను క్రొత్త ఖైదీలపై నిగరానీ చేయుటకు నియోగింతురు. విద్యావంతులగు నాగరికులపై మొరటు నీతిబాహ్యులను పెద్దలుగా చేయుట సరియగు సరసము కానేరదు. ఇంతకన్న అవమానకరమగు అంశము మరొకటియుండదు. అట్టిపద్ధతియుండినచో దానిని తొలగించవలెను.

రాజకీయ ఖైదీలు స్వలాభానికై జెయిలుకు రాలేదు. మరియు వారు విద్యావంతులు. వారికి అవకాశము కలిగించి చదువుకొనుటకు పత్రికలను సప్లై చేయవలయును. అయితే ప్రభుత్వమువారు వారి కొరకై పత్రికలను కొనవలసిన పనిలేదు. సంఘానికి ఆ ఖైదీలపై గౌరవముంటే వారే పత్రికలు సప్లై చేయుదురు. అట్టివాటిని వారికందించుట మాత్రము జెయిలు అధికారులు చేయవలసినపని. అదేవిధముగా గ్రంథాలనుకూడా అందించవలెను. బ్రిటిషిండియాలో రాజకీయ ఖైదీలను వేరేఉంచుదురు. వారిలోను ఏ. బి. సి. తరగతులను ఏర్పాటుచేసినారు. ఈతరగతులపద్ధతి సరియైనదికాదు కాని, రాజకీయఖైదీలను ప్రత్యేకముగా ఉంచుట చాలా అవసరము. వారినొకచో ప్రత్యేకముగా ఉంచిన వారికి మరింత మనశ్శాంతి కలుగును. ఏకాంతవాసశిక్ష [Solitary imprisonment) కన్న మొరటు శిక్ష విద్యావంతులకు మరిలేదు. దీనిని వెంటనే రద్దుచేయవలెను?

రాజకీయఖైదీల ఆరోగ్యమును బాగాకాపాడు బాధ్యత ప్రభుత్వమువారిపై కలదు. ఆర్యసమాజ సత్యాగ్రహకాలములో ౧౦-౧౨ మంది నాయకులు జెయిళ్లలో చనిపోయిరి. వారికాలము మూడి చనిపోయియుంటారు. కాని ప్రజలలో లేనిపోని అపోహలకు కారణమగుతుంది. మొన్ననే ఒరంగల్ జెయిలులో దానప్పదేశాయిగారు చనిపోయిరి. వారి శవాన్ని అంతత్వరగా ఏలదహించిరి వారిభార్య వారితలిదండ్రులు కడసారియైనా ఆశవాన్ని చూచేదానికి అర్హులు కాకపోయిరా? ఎందుకంత తొందరచేసిరి?

జెయిళ్లను తనిఖీచేసేదానికి కొందరు అనధికారసభ్యులు నియుక్తులై నారు కానివారెవ్వరు? వారు తమ బాధ్యతనెరిగినవారేనా? వారికి ప్రజలలో పలుకుబడియున్నదా? వారు సక్రమంగా స్వతంత్రముగా నెలకొకసారియైనా తమ కేంద్రములోని జెయిళ్లను తనిఖీచేసి జెయిలు ఏర్పాట్లు, వసతులు, సౌకర్యాలు, ఖైదీలకష్టములు, ఇబ్బందులు మున్నగువవి విచారించుకొన్నారా? విచారించినచో వారు తమ అభిప్రాయాలను పత్రికలలో ప్రకటించుతూ ఉండవలెను. అట్టివారి నివేదికలను తప్పకుండా ప్రకటించుటకు మా పోటీపత్రికలు సిద్ధముగానుండునని తెలుపుకొనుచున్నాము. అట్టివారు రాజకీయఖైదీలను ప్రత్యేకముగా విచారించుకొనవలెను. మన హైదరాబాదురాష్ట్రములో ఈ ౬ ఏండ్లలో రాజకీయఖైదీలు అకస్మాత్తుగా ఏర్పడిపోయిరి. దీనికారణమేమి? ప్రభుత్వమువారు పరిశీలన చేసుకొనగలరు. వారు చేసుకొననీ చేసుకొనకపోనీ విచారణమూలాన ఖైదీలైనవారు, విచారణలేకుండా నిర్బంధింపబడినవారు, కావలసినంతమంది ఉన్నారు. అట్టివారి ఆరోగ్యము, సౌకర్యము ప్రధానమైనట్టిది. గోపాలరావుబూర్గులగారును, వి. రామచంద్రరావుగారును, హిందూ ప్రజామండలి యితరసభ్యులును ప్రభుత్వమువారికి రాజకీయనిర్బంధితుల విషయమై విజ్ఞప్తులను పలుమారు పంపుకొన్నారు. వారివిన్నపములు న్యాయబద్ధమైనవని మేము అభిప్రాయ పడుచున్నాము. మన జెయిళ్లలో మార్పులు చాలా కావలెను. ఈ విషయములో ఒక కమిషన్ కూడా ఏర్పాటుచేసి ప్రజాభిప్రాయాన్ని కూడా గ్రహించితే బాగుంటుంది. ఎటులైనను మార్పుమాత్రము చాలా తొందరగా చేయవలెనని కోరుచున్నాము.

సత్యాగ్రహకాలముతో ఒకగష్తీ జెయిళ్లకు పంపి రాజకీయఖైదీలకు పత్రికలను పుస్తకాలనిచ్చుటకును, వారికి జాబులెక్కువగా వ్రాసుకొనుటకు, వారికి బేడీలు తీసివేయుటకు, వారితో కాస్తయెక్కువగా వారిబంధువులు కలియుటకు అవకాశాలిచ్చియుండిరని వినుచున్నాము. ఆగష్తీ రద్దుకాలేదు కాని దాని ప్రకారము వర్తించుచున్నట్లు కానరాదు. కావున జెయిలుశాసనమంతయు కాలానుసరణముగా మారవలెను.

—

బ్రిటను రష్యాల కొత్తసంధి కమ్యూనిస్టులకు సవాలు

ఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ కార్యదర్శి అసఫలీగారి ప్రకటన

క్రొత్త ఢిల్లీ, జూన్ ౧౨

భారతదేశపు కేంద్ర శాసనసభయొక్క కాంగ్రెసుపార్టీ కార్యదర్శి అసఫ్ అలీ గారు యీక్రింది ప్రకటనను పత్రికలకు పంపిరి:-

"బ్రిటను రష్యాలకు ఒడంబడిక జరుగుట బ్రిటిషు సామ్రాజ్యముయొక్క రాజకీయ నిపుణతకు ఒక తార్కాణమైనవిషయము బోల్షివిజానికి బ్రిటను అమెరికాలు తోరకరించినట్లుగా జర్మని, ఇటలీలు ఈ ఒడంబడికకు అర్థము చెప్పవచ్చును కాని, ఒడంబడికలోని 3,4,5 అంశములను తోరకవించి చూచినచో, జర్మనీ ఇటలీల అర్థానికిసరిగా వ్యతిరేకము కనిపించును.

"అట్లాంటిక్ చార్టరుకు కట్టుబడియుందుమని యు, ప్రత్యేకించి తెలుపబడని రాజ్యాల (బహుశా యూరప్ లోనివి) అంతర్వ్యవహారాలలో జోక్యము కలుగ చేసికొనకూడదను సూత్రమును అంగీకరించుచుమనియు, సోవియెట్ రష్యా ప్రకటించినది. వీటినిబట్టి రష్యా తనవిస్తరణ స్వభావము లేదని యుద్ధానంతరము యూరప్ లో అధికారము సంపాదించవలెననుతలంపు తనకు లేదనియు, బ్రిటన్ అమెరికాలు, జర్మనీ ఇటలీలాక్రమించిన యూరప్ నకు రష్యా హామీ ఇచ్చినది.

"అట్లాంటిక్ చార్టరు మాటపరంగా రష్యా అంగీకరించినపుడు ఒట్టిచూడుడు చర్చిల్ వ్యాఖ్యానం చేసినదానినిబట్టి బ్రిటిష్ సామ్రాజ్యాంతర్వ్యవహారాలలో ఇండియా కూడా చేర్చబడినది. చర్చిల్ చెప్పినట్లు ఆసమగ్ర అట్లాంటిక్ చార్టరు ఇండియాకు వర్తించదు. అది ఇండియాకు కూడా వర్తించునని రూజ్ వెల్టు అధ్యక్షుడు అనుకున్నట్లు అమెరికన్ పత్రికా వారలకు తెలియచేసితి కాని, చర్చిల్ వ్యాఖ్యానము సరియైనది కాదని అమెరికా ఎన్నడును ప్రకటించలేదు. ఈ సంధి జరుగుటకు అమెరికా భాగస్వామి కాకపోవుట బహుశా గమనించతగిన విషయము.

"బ్రిటను రష్యాల సంధిలోని పూర్తి గూఢార్థము అనుగనుక భారతీయ కమ్యూనిస్టులు తెలుసుకొనుచో ప్రజాయుద్ధము అని తాము అనుకొనుదానికి ఇది చావుదెబ్బ అని ఈ సంధిని పరిగణించాలి.

"అట్లాంటిక్ చార్టరు సూత్రాలను ఇండియాకు వర్తింపచేయక ఇండియా బ్రిటిష్ సామ్రాజ్యములో ఒక బానిసదేశంగా ఉండవలెనని తప్పక నిన ప్రజాయుద్ధసూత్రాలన్నీ నిష్ప్రయోజనములు.

"ఆర్థిక రాజకీయ స్వాతంత్ర్యసూత్రాలను అంగీకరించే పసిఫిక్ చార్టరు హిందూమహా సముద్ర ప్రచారణచేయబడి శాంతియుద్ధ సమయాలలో స్వేచ్ఛాప్రవాహా రాలను గూర్చి వివరముగా తెల్పబడి, ఆ చార్టరులో ఇండియా స్వతంత్రతతో సంతకం చేసినాకున్న తప్ప ఇండియా క్లిష్టపరిస్థితిలో ఆగిపోదు.

"ఇంతవరకు ఐక్యరాజ్యాలకు ఆపాదించిన ఉన్నతాదర్శాలన్నియు ఈ సంధిలో గత్తరబిత్తర అయిపోయినవి.

"ఇండియా పట్ల చర్చిలుగారి వైఖరి మనకందరకు తెలుసుగదా, పరిశీల వైఖరితో అమెరికా రష్యాలు కూడా ప్రత్యక్షముగానో పరోక్షముగానో భాగస్వాములైతే బ్రిటన్ వైఖరిని ఎటూ నిర్ణయించుకోలేని వారి పరిస్థితి గందరగోళములో పడినది.

"తన బానిసత్వాన్ని మరికొంతకాలము పొడిగించుకొనుటకొరకై ఇండియా యుద్ధము చేయవలెనా? రూజ్ వెల్టు అధ్యక్షుడు పతాకదినోత్సవ సందర్భమున తన సందేశము ప్రకటించుచు, మెక్సికోను అనే అతిచిన్న దేశముతో (దక్షిణ అమెరికాలోనిది) ఇండియాను జతపరిచి ఉదహరించెను. కానీ ఏమియు అని చెప్పటంలో ఇంగ్లండు, బెల్జియం, లక్సెంబర్గుల తర్వాత పేర్కొనుట ఆశ్చర్యకరముగా ఉన్నది. బ్రిటను రష్యాల సంధిని దృష్టిలో వుంచుకున్నచో వీటికి మూడావిధో ప్రత్యేకత కలదు.

"ఈ యుద్ధాశయములను స్పష్టముగా నిర్వచించనపుటు ఈ సమయములో సమంజసంకాదని అనేకమంది వాస్తవికవాదులు అందురు. మనము పూర్తిగా యుద్ధములో దిగి ప్రపంచసంఘటనల అభివృద్ధిని నమ్మి వుండుట ఇంకా మంచిదని వీరు అందురు.

"ఇండియా ఒక పెట్టెలో పెట్టి తాళము వేసి దానిమూతను దానిని వదిలివేసి, బ్రిటను రష్యాల సంధి వంటి జరుగు ప్రపంచ సంఘటనలు రూపము దాల్చుట ప్రారంభమైనప్పుడు వాస్తవికవాదులకూడా నిట్టూర్పు విడువవలసి ఉన్నది."

బెంగాల్ లో జపాన్ వైమానికుడు చిక్కుట

మొదటి జపానీయ విమాన పతన ఫలితము

కలకత్తా, జూను ౧౩-

భారతదేశములో దిగిన మొట్టమొదటి జపాను వైమానికుడు బెంగాలు రాష్ట్రంలో దొరికినాడు. అతనిని పట్టిఒప్పచెప్పినకీర్తి ఒక చిట్టగాంగు చోకీదారు అబ్దుస్ సత్తారుకు చెందుచున్నట్లు నేడు వెలువడిన ఒక ప్రకటనలో తెలుపబడినది. ఆ ప్రకటనలో ఇట్లున్నది.

"౧౯౪౨ మే ౨౧ వ తేదీన జపాను సైన్యమునకు చెందిన ఫైటర్ విమానమొకటి బర్మా సరిహద్దునకు సమీపమున గా పశ్చిమదిశకు పోవుచున్నట్లు, నిప్పు అంటుకొన్నట్లు, పగిలినట్లు కనిపించినది. వెంటనే గాలించుటకు మొదలుపెట్టిరి. విమానమొక్కచో న్నదో కనిపెట్టిరి. కానిఅందులో యొవరునున్నట్లు కనిపించలేదు. కాని, అమరునాడు ప్రాణాలకు విరాళ చేసుకొనియే సాహసకార్యము చేయుటకైనను సిద్ధముగా ఉండే ఈ జపానీయుని అబ్దుస్ సత్తారుకు ప్రత్యక్షమైనాడు. జపానీయుని చేతిలో ఆయుధమున్నను, సత్తారు భయపడక ధైర్యం తెచ్చుకొని, మనస్థిమితముతో వెళ్ళి యతని నిపట్టుకొని, లోకల్ యూనియన్ బోర్డు ప్రెసిడెంటు మౌల్వీ జాఫర్ అలం చౌదరిగారి యింటికి అతనిని తీసుకొని వెళ్లెను. స్థానికపోలీసువారు వచ్చి బంధించి సైన్యాధికారులకు ఒప్పచెప్పేవరకు జపానీయుడక్కడ ఉంచబడెను.

దండయాత్రాపరుల దేశమునుండివచ్చిన మొట్టమొదటివ్యక్తిని పట్టుకొనుటద్వారా కలిగిన ఈ ఫలితము చాలా ప్రశంసనీయము కలిగించినది. ఉద్యోగులు తదితరసర్గమువారు కూడా వెంటనే తెలుసుకొని దిట్టమైనచర్యను తీసుకొనిరి. వారు తీసుకొన్న చర్యలను ప్రభుత్వమువారు గుర్తించి, యుక్తరీతిగా గుర్తింతురు. ఉర్దు వైమానికునికి ఇంగ్లీషు, ఫ్రెంచి, బెంగాలీ, హిందూస్థానీ, బర్మీయుభాషలలో ఏదియు అర్థముకాదు. ఆ భాషలన్నిటిలో యతనికి ప్రశ్నలు వేసినను లాభము లేకపోయినది. ఐతను గాంధీ పేరు ఉదహరించి, టోకియోలో సుభాష్ చంద్రబోసును చూచితినని చెప్పి, తన యొడ సానుభూతి కలిగించుటకై అతను ప్రయత్నము చేసెను. తానుతననుపట్టుకొన్న వాడను ఉత్తరయుద్ధ ఆసియా వాసులేయను జాతీయ భావమును పుట్టించి తనయెడ యనురాగము వాటిల్లించుటకు కూడ అతడు ప్రయత్నము చేసెను.

సంపాదకునికి శిక్ష

పాట్నాలో ఒక హిందీవారపత్రిక యొక్క సంపాదకుడను రామకృష్ణ బేణీపురిగారు భారతదేశరక్షణనియమావళికి విరుద్ధమనిపించిన ఒక ఉపన్యాసమును కొసగిరను తప్పునకై ఒక సంవత్సర కఠినకారాగారవాసమును, రూ ౫౦౦ల జుర్మానాను, జుర్మానాచెల్లించనిచో మరితెనెలల జైలును జూను ౧౨వ తేదీన విధించినారు.

ఎక్కువ ధరకు చక్కెర అమ్మినందుకు శిక్ష

మైసూరులో మండి మొహల్లాలో గులాం మొహియుద్దీన్ అండ్ సన్స్ వారి దుకాణములో నుంచు బాబ్ ఇక్బాల్ అనునతడు మైసూరు జిల్లా మేజిస్ట్రేటు గారి ఆజ్ఞకు విరుద్ధముగా చక్కెరను వీశెంకిలా అణాల పాయీలకు (వీశెకి ౯ అణాలకు అమ్మవలసినది) అమ్మినందుకై జూను ౧౨వ తేదీన మైసూరు నగరపు మొదటి మేజిస్ట్రేటుగారిచే వారిలోర్టు పనివేళ ముగియువరకు ఖైదుశిక్షయు, ౧౫ రూపాయిలు జుర్మానాయును, అది చెల్లించనిచో వారం రోజులు జైలున్న జూను ౧౨వ తేదీన విధించబడినాడు.

హైద్రాబాదు బజారు ధరలు

౧౨-౬-౧౯౪౧ఫ.

పల్లా ౧కి ౧౨౦ సేర్లచొప్పున ధరలన్నీ హాలీశీ

విక్రయము		పల్లా ౧కి ధర
		రూ అ పై
కిచిడీ సాంబల్లు		౨౬ నుండి ౨౯ వరకు
సంబల్లు		౨౫౻౦
ఢిల్లీ బోగాలు		౨౬
రాంసాగర్లు		౨౩-౨౪
సానక్రాం		౨౭ పాతవి ౨౪
"		౨౫౹౦ ౨౬౹౦
ఆర్కాటీ		౨౩౹౦ ౨౪౹౦
"		౨౫౹౦ ౨౬ పాతవి
కోహినూరు		౨౩౪ ౨౪
బుడుములు		౨౧౦ ౦, ౨౧౪
దేశావరి		౨౦, ౨౧౪వరకు
గోధుమలు		౨౬౪-
శర్బతి	౨౪ ౪	౨ అన్నిరకము
బన్సీ		౨౫-౨౬ వరకు
అమ్మకీ		౨౬౪౭
పోటియా		౨౪-౨౫
ఎర్రగోధుములు		౨౨ ౨౩
తెల్ల జొన్నలు		౧౦ నుండి ౧౧౪ వరకు
పచ్చజొన్నలు		౧౧౹౦
శెనగలు		౨౫౪ వరకు
కందులు యెర్రవి ౨౨		౨౪
మినుములు		౧౩ ౮ ౦
అంకెలు	౧౯	
సజ్జలు		౧౧ ౮ ౦
పప్పులు		
శెనగ పప్పు		౩౦
కంది "		౩౦
పెసరపప్పు		౨౯
ఎర్ర "		౨౦ ౦ ౦, ౨౧
మినప "		౨౧ ౦ ౦ ౧౩౪
పెసర "		౨౫ ౦ ౦
బెల్లము	౨౨	౨౯ వరకు
[illegible]	౯౩	
పుల్లిగడ్డ		౯౹౦ ౯౪
ఐదు మండి ౫౬ నుండి ౫౪ వరకు కొత్త		
చక్కెర మణుము [౪౦ సేర్లు]		
జావా	" "	౧౪ ౦ ౦
బొంబాయి	" "	౧౬ ౦ ౦
మద్రాసు	" "	౧౩ ౧౫ ౦
నిజామాబాదు	" "	౧౩ ౧౨ ౦
ఎర్రచక్కెర	పల్లా	౨౨౪ ౨౫,
నల్లచక్కెర	,, ౪౦ సే	౧౯ ౦ ౨
ఎల్లిగడ్డ మణుము ౧౨ సే		౪ - ౩౪
అల్లం	" "	౫౪ ౫౪, ౬
మణుము ౧౨ సే		
కొబ్బరికాయ	"	౫ ౮ ౦
కుసుమనూనె	"	౪ ౮ ౦
మంచి నూనె	"	౪ ౪ ౦
వేరుశెనగనూనె	"	౪ ౬ ౦
కిరోసిన్ (గ్యాస్, ,, డబ్బా ౧కి		౬-౧౨-౦
పిండ్లు	మణుము ౪౦ సేర్లు	
పిండి	"	౬౫ ౦ ౦
తెలంగానా	"	౫౦ ౦ ౦
వనస్పతి డబ్బా ౧కి		౧౧ ౬ ౦
ఆముదాలు బస్తా	౯,	౧౨ ౦ ౦
వేరుశెనగ	"	౯ ౪ ౦
పప్పు	"	౧౨ ౦ ౦
బంగారు తులా ౧కి	౫౯౹౦	౫౮౪
వెండి ౧౦౦ తు		౯౬౦ ౯౬౪
" తు ౧కి		౦ ౧౪ ౦
సవరణ్ ౧కి	పాలి రూ	౪౫ ౦ ౦
మారకం		
హాలీకి కల్దార్లు		౧౬ ౯ ౬
కల్దారుకు హాలీలు		౧౬ ౦

తక్కినవస్తువుల ధరలు ఇదివరలో సంమయము ప్రకటించినట్లే యున్నవి. మారలేదు

బొంబాయి ధరలు

(ఫిబ్రవరి ౧౬ వ తేదీన)

రూ అ పై

(మే ౧౫ వ తేదీన)

వెండి (తయారు)	తు ౧౦౦కి	౬౬-౧౦-౦
, (నవంబరువాయిదా)	తు ౧౦౦కి	౬౬-౧౫-౦
బంగారు (తయారు)	తులం ౧కి	౪౮-౮-౦
" (నవంబరు వా॥)	" "	౪౮-౧౩-౦

[illegible] జపానీయ భాష [illegible] ద్యా?

[illegible] చుచున్నారు

[illegible] చేయు

[illegible] వలు అకారణంగా హెమ్మశిక్షలు అగునట్లు

[illegible] కొంత అనవసరమైన నష్టసంభవించునట్లు

[illegible] కార్లకు అనేకసార్లు చెప్పుచున్నారు

[illegible] యున్నవి. ఈపుకార్లు

[illegible] ఇవ్వవలదు

[illegible] ప్రచారము చేయవద్దు

[illegible] కా రు ల ను న ష్ట కు డు

[illegible] భారతీయ యుద్ధదళము తయారుచేయుచు

అగ్గిపెట్టె ఎక్కువ ధరకు అమ్మినందుకు అరెస్టు

జూను [illegible] మరిస్వామి [illegible] దగ్గర [illegible] అగ్గిపెట్టెను ౪౪ పాయి[illegible] అమ్మెను. [illegible] అతనిని అరెస్టు చేసిరి. [illegible] విడుదల చేయబడెను.

[illegible] ప్రకటించి [illegible] [కోర్ట్] [illegible] చాలా తగ్గించి [illegible]

ARP

బండ్ల రాకపోకలకు
సంబంధించిన చిత్తు ఆర్డరు

ప్రకటన

[illegible]

ఉద్దేశ వివరణము

[illegible]

ముస్తస్నాలు

[illegible]

నోటీసు

[illegible] నెం. 13 సందలి 119 వ నిబంధనను [illegible] అవసరమైనది. [illegible]

ప్రయాణీకులతోనుండు లగేజి:— "రైలుడబ్బాలలో ప్రయాణీకుడు కూర్చున్న స్థలమునకు క్రింద సులభముగా పెట్టుటకు వీలున్న వస్తువులు మాత్రమే తీసుకొని పోనివ్వబడును."

[illegible]

మీరు తప్పక ప్రయాణము చేయవలసివస్తే
తేలికగా ప్రయాణము చేయండి

మ. ష. వ. నిజాంస్టేటు రైల్వే

గోలకొండ గ్రంథాలయము

శ్రీకరభాష్యం
(చతుస్సూత్రి)

[illegible]

యుద్ధకార్యక్రమంలో భారతదేశపు తోడ్పాటు

ప్రజలకు సంస్థానాధీశులకు బ్రిటిష్ ప్రభుని సందేశము

ప్రభుసోదరుడగు గ్లష్టర్ డ్యూకుగారి బ్రాడుకాస్టు

[illegible]

బలహీనమైన బిడ్డలకు

డాంసె

బాలామృతము

పుష్టియున్ను, బలమున్ను,

ఆరోగ్యము నిచ్చును

"మొలకెడిపిండి"

(ఇంగ్లీషులో మాల్టు (Malt, Malted food, Malt extract) అంటారు. [illegible] మొలకెడిపిండి అని నామకరణము చేసినాము. [illegible]

గో. ప.)

[illegible]

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా లిమిటెడ్.

1942 సంవత్సరపు 3 0/0 [illegible]

సెంట్రల్ బ్యాంకువారి ప్రకటన [illegible]

(1) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారు 1946 సంవత్సరపు 3 0/0 [illegible]

(2) [illegible] రు 100 [illegible]

(3) [illegible]

(4) [illegible] 2 1/2 [illegible]

(5) [illegible]

(6) [illegible] 2 1/2 [illegible]

(7) [illegible]

హైదరాబాదు-దక్కన్ } మేనేజరు

[illegible] } కె. ఆ.. విక్రాజీ

రాజాబహద్దరు జీవితచరిత్ర

రాజాబహద్దరు వేంకటరామారెడ్డి జీవితచరిత్ర మురవరము ప్రతాపరెడ్డిగారు రచించినారు. అది పెద్దగ్రంథము అందు ౧౦ పటాలు వచ్చినవి. అందు చాలా వినోదకరమగు అంశాలున్నవి. మరియు ౭౦ వేండ్లనుండియు హైదరాబాదులోని సాంఘిక దేశకాలపరిస్థితులు కూడా వర్ణించబడినవి. ఒకవిధముగా హైదరాబాదు రాజ్య చరిత్రలోని ముఖ్యాంశము లిందున్నవి. ఇట్టి చరిత్ర ఇంతవరకు తెనుగు సాహిత్యములోనే లేదనవచ్చును. దీనిక్రయం ౭ అణాలుమాత్రమే. (మేలుప్రతి ౧౨ అణాలు) అభిలాషులు శ్రీనివాస బాలికలకున్నత పాఠశాల, నారాయణగూడ హైదరాబాదుదక్కన్ అను విలాసానికి వ్రాసి తెప్పించుకొనవలెను.

సంవత్సరము చందా 8 హాలీ రూపాయిలు
ఆరునెలలకు ,, 3-10-0 ,,
బ్రిటిషిండియాలో సంవత్సరమునకు ఆరు రూపాయిలు
విడిపత్రిక 0-1-3
పాతపత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

that reaches the masses in the Dominions
Best Medium For Advertisement

Volu 17 — No 13 | Published on every Monday and Thursday — Hyderabad Dn. | 18—6—1942

మాహుదార్ల శాసనము రద్దు

మ. మ. వ. గారి ఫర్మాన్

మాహుదార్ల శాసనమునుగురించి మ-మ-వ సర్కారుగారు క్రిందివిధముగా ఫర్మానను ప్రకాశము చేసినారు.

[illegible]

ప్రశ్నలకు గాంధిమహాత్ముని ఉత్తరములు

[illegible]

"జపానువారు వచ్చినచో మేము వారలను అహింసతో ప్రతిఘటించవలెనా? వారలను చిక్కిపోయినప్పుడు మేమేమిచేయవలెను." [illegible]

[illegible]

బాలికావివాహానికి శిక్ష

సికింద్రాబాదు

[illegible]

సెల్లలో దర్జానవరణ

[illegible]

శోకసభకు సెలవులేదు

[illegible]

ఉసిరికాయ విలువ

శీతాదము, లేక అణరక్తము అను వ్యాధి రాకుండ చేయునది "సి" విటమిను. అది తాజాపండ్లలోను కూరగాయలలోను కనపడును. ఆకుగాయలలోకూడ అనుకూరలలో అది ఎక్కువ కనిపించును.

మొలకధాన్యములలోను, ఆహారధాన్యములలోను "సి" విటమిను కనుపించకపోయినను, అయినను మొలక లెత్తినప్పుడు ఆ విటమిను అందులోను, ఆ మొలకలలోనుకూడ ఏర్పడుచున్నది.

ఈ "సి" విటమిను అన్నిటిలోకంటె ఉసిరికాయలో ఎక్కువగా కనిపించును. ఉసిరిచెట్టు భారతదేశమందు అన్నిఅడవులలోను ఎక్కువగా పెరుగును. జనవరినుండి ఏప్రిల్ వరకు అభివృద్ధి గాంచును. పచ్చికాయ [illegible] నారింజ పండ్లరసములోకంటె "సి" విటమిను కంటె ఇంతలు ఎక్కువయుండును. ఒక్క ఉసిరికాయలో రెండుమూడు నారింజకాయలలో ఉండునంత "సి" విటమిను ఉండును.

తాజాపండ్లనుగాని కూరగాయలనుగాని కాల్చినను ఎండబెట్టినను వాటిలో ఉండునట్టి "సి" విటమిను చాలామట్టుకు నశించును. కాని ఉసిరికాయలో విటమినును వేడికిగాని ఎండకుగాని నశించదు. [illegible] ఉసిరికాయను ఎండబెట్టినను, ఉడకబెట్టినను విటమిను నశించదు. ఉసిరికాయలోని విటమినును బాగుగా సంరక్షించును. అందువల్ల ఉసిరికాయను దానిలోని విటమినును చాలమట్టుకుపోనీయకుండ నిలవయుంచుకొనుట సాధ్యమగుచున్నది.

ఉసిరికాయ ఆయుర్వేదౌషధములలోను వాజీకరణౌషధములలోను వాడబడుచున్నది. హిమాలయ ప్రాంతము [illegible] శీతాదవ్యాధి వ్యాపించినపుడు ఉసిరికాయ దానిచికిత్సయందు చాలమంచిపనిచేసినది. ఉసిరికాయపొడితో చేసిన గుళికలలో 'సి' విటమిను మాటుగానుండును. అందువల్ల ఉదయమున గుళికలను చేసికొనియుంచుకొనుట మంచి పద్ధతి.

Printed and Published by [illegible] Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor S Prathapa Reddy B A B.L